తెలుగు దినపత్రిక
ప్రభాత jayabheridaily.com
# జయభేరి
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
jayabherinews
23-05-2024
గురువారం
మల్కాజిగిరి
సంపుటి : 01 | సంచిక : 274 | పేజీలు : 8 | వెల : 4

జయభేరి దినపత్రిక
జయభేరి చానల్లో
నికార్సైన జర్నలిస్టులుగా
నిలబడాలను
కుంటున్నారా..
ఆసక్తి కలిగిన యువతీ
యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి
ప్రాధాన్యత
jayabherinews@gmail.com
jayabheridaily.com
+91 9391 544 889
జయభేరి



## తెలంగాణా రాష్ట్ర ప్రజలు
# సంతోషంగా ఉన్నారు

- కుటుంబసభ్యులతో కలిసి శ్రీవారిని దర్శించుకున్నతెలంగాణా సిఎం రేవంత్‌రెడ్డి

**జయభేరి, తిరుమల, మే 22:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కుటుంబసభ్యులతో కలిసి తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి తిరుమలకు చేరుకున్న సీఎం రేవంత్ కు టిటిడి ఈవో ఏవీ ధర్మారెడ్డి ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. బుధవారం ఉదయం సీఎం రేవంత్ రెడ్డి.. శ్రీవారికి తన మనవడి పుట్టువెంట్రుకల మొక్కు చెల్లించారు. అనంతరం ఉదయం 8.30 గంటలకు వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో కుటుంబ సమేతంగా సిఎం రేవంత్ తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు.అనంతరం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉన్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్యలు తీరి సకాలంలో వర్షాలు కురిశాయన్నారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ప్రార్ధించానని చెప్పారు.శ్రీవారి ఆశీస్సులతో తెలుగు రాష్ట్రాలు అభివృద్ధి చెందాలని కోరుకున్నట్లు తెలిపారు.ఏపీలో ఏర్పడబోయే ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉండాలన్నారు. అనంతరం రంగనాయకుల మండపంలో రేవంత్ కుటుంబానికి పండితులు ఆశీర్వచనం చేశారు. తర్వాత సిఎంకు టిటిడి ఈవో ధర్మారెడ్డి తీర్థప్రసాదాలు అందించారు.



# వ్యవసాయానికి సాయమెలా..?

ఈ సారి రుతుపవనాలు ముందస్తుగా పలకరిస్తాయని వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. ఇక రైతులంతా సంబురాలు చేసుకుంటున్నారు. గత పాలకుల మాటలు నమ్మి వ్యసాయాన్ని ఆగం చేసుకున్న రైతాంగం కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ సర్కార్ పై గంపెడాశలు పెట్టుకుంది. రైతు బంధు, రైతు రుణమాఫీ అంటూ ప్రకటనలకే పరిమితమైన నాటి బీఆర్ఎస్ సర్కార్ హయాంలో వ్యవసాయం కొరకరాని కొయ్యగా మారిపోయింది.

2 లో



## రాష్ట్రంలోని అంగన్వాడీ
# కేంద్రాల బలోపేతం

- మంత్రి దనసరి అనసూయసీతక్క

**జయభేరి, హైదరాబాద్, మే 22:**

రాష్ట్రంలోని అన్ని అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలను కల్పించి వాటిని మరింత బలోపేతం చేయాలని స్త్రీ మరియు శిశువు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు.తెలంగాణాలో ఉన్న అన్నిఅంగన్వాడి కేంద్రాలన్నీ ఒకే మోడల్ గా ఉండేలా డిజైన్ రూపొందించాలని సూచించారు. డా.బీ.ఆర్. అంబెద్కర్ సచివాలయంలో స్త్రీ మరియు శిశువు సంక్షేమ శాఖఅధికారులతో మంత్రి సీతక్క శాఖాపరమైన సమీక్ష నిర్వహించారు ప్రతీ అంగన్వాడి కేంద్రాలలో సౌచలయాలు విధిగా ఉండాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వృద్దులపట్ల ప్రత్యేక ద్రుష్టి సాధించాలని, వారి స్థితిగతులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని అధికారులకు మంత్రి సీతక్క ఆదేశించారు. స్త్రీ మరియు శిశువు సంక్షేమ ట్రాన్స్ జెండర్ శాఖ లో వారం రోజుల పాటు అవగాహన సదస్సు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షా సమావేశంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖసెక్రటరీ వాకాటి కరుణ, డైరెక్టర్ నిర్మల కాంతి వెస్లీ, , వికలాంగుల సంక్షేమ శాఖడైరెక్టర్ శైలజ తదితర అధికారులుపాల్గొన్నారు.

## నేటికీ బిల్లులు అందక
# నానా ఇబ్బందులు




- గ్రామపంచాయతీల పెండింగ్ బిల్లులు చెల్లించిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలి
- రాష్ట్ర సర్పంచుల సంఘం డిమాండ్

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ వ్యాప్తంగా ఎన్నో అభివృద్ధి పనులు చేసి నేటికీ బిల్లులు అందక నానా ఇబ్బందులు పడుతున్న సర్పంచుల పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని సర్పంచుల సంఘం డిమాండ్ చేసింది. గ్రామాలలో అభివృద్ధి అనే ఆకాంక్షతో వైకుంఠ ధామాలు, పల్లె ప్రకృతి వనాలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు, సీసీ రోడ్లు, అంతర్గత మురుగు కాలువలు, వీధిలైట్ల నిర్వహణ, పారిశుధ్య నిర్వహణ, క్రీడా ప్రాంగణాలు మొదలగు అనేక కార్యక్రమాలు విడతల వారీగా చేపట్టి ఆదర్శవంతమైన గ్రామాలుగా తీర్చిదిద్దడంలో సర్పంచుల పాత్ర కీలకమని రాష్ట్ర సర్పంచుల సంఘం అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నర్సింహా రెడ్డి మరియు తెలంగాణ సర్పంచ్ల సంఘం జేఏసీ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ అన్నారు. ఎంతో కష్టపడి గ్రామాలను అభివృద్ధి పదంలో తీసుకెళ్లిన సర్పంచుల బిల్లుల చెల్లింపులలో గత మరియు తాజా ప్రభుత్వాలు జాప్యం వహించి సర్పంచులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని తెలిపారు. పెండింగ్ బిల్లుల విషయమై ప్రభుత్వానికి పలుమార్లు వినతి పత్రాలు అందించిన కాగితానికే పరిమితమయ్యాయని అన్నారు. ఈమేరకు

...మిగతాది 2 లో

# ఏసీబీ దూకుడు..



- నిరుదు మొత్తం కేసులు 94
- 130 రోజుల్లో 65కుపైగా కేసులు
- మూడు రోజుల క్రితం ఓకే రోజు 3 అధికారుల ట్రాప్
- యావరేజ్ గా ప్రతి 4 రోజులకు ఒక కేసు
- మున్సిపల్, రెవెన్యూ శాఖలకు చెందిన వారే ఎక్కువ
- హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ
- జమ్మికుంట మాజీ తహసీల్దార్ రజిని

**జయభేరి, హైదరాబాద్, మే 22:**

తెలంగాణ రాష్ట్రంలో అవినీతి అధికారుల పట్ల ఏసీబీ దూకుడు పెంచింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడుతున్న వారి పనిపడుతోంది ఏసీబీ. ఆదాయానికి మించి ఆస్తులు సంపాదిస్తున్న వారినే లక్ష్యంగా చేసుకుని ఏసీబీ ముందుకు సాగుతోంది. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఎవరీని కూడా ఏసీబీ అధికారులు విడిచిపెట్టడం లేదు. అవినీతికి పాల్పడుతున్న అధికారులను ట్రాప్ చేసి మరీ చిక్కించుకుంటోంది ఏసీబీ. తెలంగాణలో ప్రతి నాలుగు రోజులకు ఒక ట్రాప్ కేసు నమోదు అవుతున్న పరిస్థితి. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్

...మిగతాది 2 లో




# టీజీఎస్ ఆర్టీసీ గా మారనున్న ఆర్టీసీ సంస్థ..

**జయభేరి, హైదరాబాద్ :**

టీఎస్ ఆర్టీసీని త్వరలో టీజీఎస్, ఆర్టీసీగా మార్చ నున్నారు. ఇక నుంచి బస్సులను టీజీ సిరీస్‌తో రిజిస్ట్రేషన్ చేయించనున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత నాటి ప్రభుత్వం టీఎస్ ఆర్టీసీగా పేరు మార్చింది. అయితే ఉద్యమం సమ యంలో టీజీని తెలంగాణ వాదులు, ప్రజలు ఉపయో గించారు. రాష్ట్రంలో టీజీ అమలుకు కేంద్రం ఇటీవల గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వగా, అన్ని ప్రభుత్వ సంస్థల పేర్లలో టీఎస్ ,కు బదులు టీజీ,ని ఉపయోగించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.



# పిన్నెల్లి అరెస్ట్...?

**జయభేరి, మెదక్, మే 22 :**

పరారీలో ఉన్న మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏపీ పోలీసులు అరెస్టు చేసినట్లుగా తెలుస్తోంది. సంగారెడ్డి సమీపంలో ఓ పరిశ్రమలో తలదాచుకున్న ఆయనను గుర్తించి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనను ఏపీకి తరలించి ఆ తర్వాత అరెస్టు విషయాన్ని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. మాచర్ల నియోజకవర్గంలో ఈవీఎంల ధ్వంసం కేసులో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఏ వన్ గా ఉన్నారు. ఆయన ఈవీఎంలను ధ్వంసం చేసిన వీడియోలు వైరల్ కావడం.. ఇప్పటి వరకూ చర్యలు తీసుకోకపోవడం వివాదాస్పదమయింది. దేశ వ్యాప్తంగా ఈవీఎంల ధ్వంసం వీడియో

...మిగతాది 2 లో



# రేవ్ రచ్చ..

**జయభేరి, హైదరాబాద్, మే 22**

బెంగళూరు రేవ్ పార్టీ నిషా ఇప్పుడు పొలిటికల్ హీట్ పుట్టిస్తోంది. నెల్లూరు రాజకీయాల్లో ప్రకంపనలు రేపుతోంది. బర్త్ డే పార్టీ కాస్తా రాజకీయ సవాళ్లకు తెరతీసింది. రేవ్ పార్టీ కాకాణి గోవర్ధన్ రెడ్డి కనుసన్నల్లో జరిగిందన్న మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శలకు ఓ రేంజ్‌లో కౌంటర్ ఇచ్చారు మంత్రి. ఇద్దరం బ్లడ్ శాంపిల్స్ ఇద్దాం.. ఎవరిది రేవ్ పార్టీ కల్చరో

...మిగతాది 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## వ్యవసాయానికి సాయమెలా...

తెలంగాణలో వ్యవసాయం అంటేనే పట్టింపు లేకుండా పోయింది. ముఖ్యంగా కేసీఆర్ పదవి దిగే ముందు మూడు సంవత్సరాలలో రైతులు మరింతగా ఆగం అయ్యారు. ఈ మూడేళ్లుగా ప్రతి సీజన్ లో న్యూస్ పేపర్లలో పెద్ద ప్రకటనలు ఇచ్చి చేతులు దులిపేసుకోవడం తప్ప రైతులకు చేసిందేమీ లేదని నాటి కాంగ్రెస్ విమర్శిస్తూ వచ్చింది. పైగా రైతులు పండించిన పంటను కేంద్రమే కొనాలంటూ రైతులకు అందని సాయం అంతా కేంద్రం తీరుతోనే అని తెలివిగా కేంద్రం మీద నెట్టేసి చేతులు దులిపేసుకున్నారు నాటి ముఖ్యమంత్రి కేసీఆర్. ప్రతి వర్షాకాలం సీజన్ లో ప్రభుత్వమే రైతులకు ఈ పంటలు వేసుకోమని, ఆ పంటలు వేసుకోమని చెప్పి తీరా నష్టం వస్తే పట్టించుకోకుండా ఢిల్లీ స్థాయిలో రైతు దీక్షలు చేపట్టి వచ్చారు కేసీఆర్. అయినా కేంద్రాన్ని ఒప్పించలేకపోయారుఅప్పట్లో దొడ్డు వడ్లు పండించవద్దని రైతులకు చెప్పింది బీఆర్ఎస్ సర్కార్. అయితే సన్నవడ్లు పండించిన రైతులకు కనీసం మద్దతు ధరనైనా ఇప్పించలేక చేతులెత్తేసింది. ఇంకోసారి వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా పప్పులు, నూనె గింజలు సాగు చేయాలని చెప్పింది. అక్కడిదాకా బాగానే ఉంది. అందుకు అవసరమైన విత్తనాలు తెప్పించలేకపోయింది బీఆర్ఎస్. అయినప్పటికీ నాటి సర్కార్ మాటలు నమ్మిన రైతులు పప్పులు, నూనెగింజలు, పండ్లు, కూరగాయలు సాగుచేశారు. మళ్లీ ఎప్పటిలాగానే వాళ్లను మార్కెటింగ్ సమస్య వెంటాడింది. బీఆర్ఎస్ నేతల మాటలు నమ్మి మోసపోయిన రైతాంగం మళ్లీ వరి పండించే దిశగా అడుగులు వేశారు. పైగా ముందస్తు సాగు అంటూ ఓ సరికొత్త ప్రతిపాదన చేసింది బీఆర్ఎస్ సర్కార్. కానీ వర్షాలు ఆలస్యంగా రావడంతో కనీసం రైతులు నార్లు పోసుకునేందుకు ప్రాజెక్టులనుంచి నీళ్లు ఇవ్వకపోవడంతో ముందస్తు ప్రతిపాదన కూడా బెడిసికొట్టింది.2021 వానకాలంలో సన్నాల సాగు పెంచాలనే లక్ష్యంతో దొడ్డు రకం వడ్ల సాగుపై రాష్ట్ర సర్కారు ఆంక్షలు విధించింది. సన్నాలు అధికంగా పండిస్తే క్వింటాకు అదనంగా రూ.100 చొప్పున చెల్లిస్తామని నాటి సీఎం కేసీఆర్ స్వయంగా ప్రటించారు. దొడ్డు రకం విత్తనాల సప్లై కూడా తగ్గించడం, మంత్రులు, ఎమ్మెల్యేల దగ్గరనుంచి కలెక్టర్లు, ఏఈవోల దాకా ప్రచారం చేయడంతో ఆ ఏడాది రైతులు 24 లక్షల ఎకరాల్లో సన్నరకాలు సాగు చేశారు. కానీ దొడ్డురకాలతో పోల్చినప్పుడు సన్నరకాలకు చీడపీడలు ఎక్కువ కావడంతో పెట్టుబడులు పెరిగాయి. తీరా దొడ్డు వడ్లతో పోల్చినప్పుడు ప్రతి ఎకరాకు 5 క్వింటాళ్ల దిగుబడి తగ్గిపోయింది. దీనితో సన్నవడ్లకు క్వింటాల్ కు రూ.400 నుంచి రూ.500 వరకూ అధికంగా చెల్లించాలని రైతులు డిమాండ్ చే రూ. 100 ఎక్కవ ఇస్తామని చెప్పిన నాటి సీఎం కేసీఆర్ ఆ హామీని సైతం నిబెట్టుకోలేకపోయారు. దీంతో రైతులు ఎప్పట్లాగే దొడ్డు వడ్లకు మొగ్గుచూపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఒక్క కంది తప్ప మిగిలిన మెట్ట పంటలు సగటు విస్తీర్ణం కంటే తగ్గిపోతూవస్తున్నాయి. ఒకప్పుడు సగటున 5 లక్షల ఎకరాల్లో సాగయ్యే పల్లి 40 వేల ఎకరాలకు, 3.75లక్షల ఎకరాల్లో సాగయ్యే పెసర 2 లక్షల ఎకరాలకు, 7.5లక్షల ఎకరాల్లో సాగయ్యే సోయాబీన్ 1.5 లక్షల ఎకరాలకు పరిమితయ్యాయి. ఇక మక్క మీద గత సర్కారు కత్తిగట్టింది. మక్కలను కొనేది లేదని చెప్పడంతో ఒకప్పుడు 14 లక్షల ఎకరాల్లో సాగయ్యే మక్క సగానికి సగం తగ్గిపోయింది. ఇక మిర్చి 2 లక్షల ఎకరాల్లో, కూరగాయలు లక్ష ఎకరాల్లో, అన్ని రకాల పండ్ల తోటలు కలిపి 5 లక్షల ఎకరాలకే పరిమితయ్యాయి2023లో ఎంతో ఆర్భాటంగా కేసీఆర్ సర్కార్ 'పెట్టుబడి తగ్గాలే..దిగుబడి పెంచాలే' అంటూ ఓ ఆకర్షణీయ క్యాప్షన్ తో వచ్చింది. దీని కోసం నాటి వ్యవసాయశాఖ మంత్రి పలువురు ఎమ్మెల్యేలు విదేశాలకు వెళ్లి మరీ అధ్యయనం చేసి వచ్చారు. ప్రతి క్లస్టర్ లో 400 ఎకరాలలో డైరెక్ట్ సీడింగ్ పద్ధతిలో వరిని ప్రతి జిల్లాలో 5 వేల ఎకరాలలో హైడెన్సిటీ కాటన్ సాగు చేయాలని నిర్ణయించారు. దీనివల్ల కూలీల ఖర్చు, విత్తనాలు, ఎరువుల వాడకం తగ్గి రైతులకు పెట్టబడి ఖర్చులు భారీగా అవుతాయని ఊదరగొట్టేశారు. అయితే హైడెన్సిటీ ప్లాంటింగ్ విధానం ఆచరణలో విఫలం అయింది. పైగా ఫీల్డ్ లెవెల్ లో రైతులకు ఈ విధానంపై అవగాహన కల్పించడం, సమీకరించడంలో వ్యసాయ శాఖ ఫెయిలయింది. కొత్తగా ప్రభుత్వం ఏర్పాటుచేసిన కాంగ్రెస్ సర్కార్ వ్యవసాయంపై దృష్టి సారించి, రైతులకు పంట సాయం అందించి వారు పండించిన పంటలకు మద్దతు ధర ఇస్తుందనే ఆశతో ఉన్నారు రైతులు

## ఏసీబీ దూకుడు..

శివబాలకృష్ణ, జమ్మికుంట మాజీ తహసీల్దార్ రజిని అక్రమాస్తుల కేసు, గొర్రెల పంపిణీ స్కీమ్ లో కోట్లాది రూపాయల నిధుల మళ్లింపు గత మూడు నెలల్లోనే జరిగాయి. ఏసీబీ డైరెక్టర్ జనరల్ (డీజీ)గా సీవీ అనంద్ బాధ్యతలు స్వీకరించాక తనదైన మార్క్ చూపిస్తున్నారు. ఆయన నిత్యం జిల్లాల్లోని డీఎస్పీలతో మాట్లాడుతుండడం, సమీక్షలు నిర్వహిస్తుండడంతో వారు కూడా దూకుడు పెంచారు. రాష్ట్రంలో అవినీతి అధికారులపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించగా.. 135 రోజుల్లో ఏకంగా 65 కి పైగా ఏసీబీ కేసులు నమోదు అయ్యాయి. అన్ని శాఖల్లో అవినీతి అధికారులపై ఏసీబీ ఫోకస్ పెట్టింది. పట్టుబడుతున్న వారిలో పోలీస్, రెవెన్యూ శాఖ టాప్ లిస్ట్ లో ఉన్నారు. పది రోజుల్లో పలువురు పోలీసులు కూడా ఏసీబీ ట్రాప్‌లో చిక్కుకున్నారు. మీర్‌పేట్ ఎస్సై, మాదాపూర్ ఎస్సై, స్టేషన్ రైటర్, అసిఫాబాద్ ఎస్సై ఏసీబీ వలలో పట్టుబట్టారు. లంచం తీసుకుంటున్న అధికారుల ఆస్తులను కూడా ఏసీబీ పరిశీలిస్తోంది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసుల్లోనూ లోతుగా దర్యాప్తు సాగుతోంది.రాష్ట్రంలో ఏసీబీ నిర్వహించిన దాడుల్లో హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ అక్రమాస్తుల కేసు సంచలనం సృష్టించింది. అతడికి బినామీల పేరిటే 214 ఎకరాల వ్యవసాయ భూమి ఉండగా, అత్యధికంగా జనగామ జిల్లాలో 102 ఎకరాలు, నాగర్ కర్నూల్ జిల్లాలో 39, సిద్దిపేట జిల్లాలో 7, యాదాద్రి జిల్లాలో 66 ఎకరాల వ్యవసాయ భూములున్నట్లు తేలింది. అలాగే అతడి పేరిట మొత్తం 29 ఇండ్ల స్థలాలుండగా ఏపీలోని విశాఖపట్నం, విజయనగరంలో కూడా స్థలాలున్నట్లు గుర్తించారు. ప్రస్తుతం శివ బాలకృష్ణ ఉంటున్న విల్లాతో పాటు హైదరాబాద్‌లో 4 , రంగారెడ్డి జిల్లాలో 3 అపార్ట్‌మెంట్లలో ఫ్లాట్లు ఉన్నట్టు విచారణలో వెల్లడైంది. మొత్తంగా బహిరంగ మార్కెట్ లో ఆయన ఆస్తుల విలువ రూ. వెయ్యి కోట్ల పై మాటేనని తెలుస్తోంది. ఓ బీఆర్ఎస్ ఎమ్మెల్యేకు బంధువైన జమ్మికుంట మాజీ తహసీల్దార్ రజిని గత సర్కార్ హయాంలో వందల కోట్ల ఆస్తులు కూడబెట్టిందనే ఆరోపణలున్నాయి. కరీంనగర్ ఏసీబీ డీఎస్పీ రమణమూర్తి ఆధ్వర్యంలో అధికారులు ఆమె ఇంటితోపాటు బినామీలు, బంధువులకు చెందిన ఐదు ఇండ్లలో ఏకకాలంలో సోదాలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇంట్లో రూ.3.20 కోట్ల విలువైన ఆస్తులను గుర్తించారు. బహిరంగ మార్కెట్ లో వీటి విలువే రూ.20 కోట్లు ఉంటుందని అంచనా. ఆమె బినామీగా భావిస్తున్న వ్యక్తి పేరిట ధర్మసాగర్ మండలంలో ఔటర్ రింగ్ రోడ్డుకు సమీపంలో ఏడు ఎకరాల్లో వెంచర్ వేసినట్లు గుర్తించారు. ఇందులో ఇంకా ప్లాట్లు అమ్మలేదని, వీటి విలువ రూ.70 కోట్ల వరకు ఉంటుందని తెలిసింది. గొర్రెల పంపిణీ స్కీమ్ లో అవినీతి ప్రకంపనలు రేపింది. ఈ స్కామ్ పై ఏసీబీ అధికారులు విచారణ చేపట్టి కామారెడ్డి వెటర్నరీ దవాఖాన అసిస్టెంట్ డైరెక్టర్ రవి, మేడ్చల్ పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేశ్ను అరెస్టు చేశారు. ప్రైవేట్ వ్యక్తులతో కుమ్మక్కై.. నకిలీ పత్రాలు, బ్యాంక్ అకౌంట్లు సృష్టించి సుమారు రూ. 2.10 కోట్ల ప్రభుత్వ నిధులను పక్కదారి పట్టించారని ఏసీబీ అధికారుల దర్యాప్తులో తేలింది. ఒకే రోజు ముగ్గురు అధికారులను ఏసీబీ ట్రాప్ చేసింది. ఒకే రోజు ఎస్సై, డీసీఏ అసిస్టెంట్ డైరెక్టర్, ఆర్టీసీ డీఎంలను ఏసీబీ ట్రాప్ చేసింది. వీటితో పాటు గొర్రెల పంపిణీ మోసాలు, హెచ్ఎండీఏ టౌన్ ప్లానింగ్ అధికారుల అక్రమాలపైనా ఏసీబీ దర్యాప్తు చేపట్టింది.ఇప్పటి వరకు జరిగిన ఏసీబీ ట్రాప్స్, అక్రమాస్తుల కేసుల్లో దొరికిన ఆఫీసర్ల లెక్కల ప్రకారం.. మున్సిపల్, రెవెన్యూ శాఖలకు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు. వ్యవసాయ భూములు, ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్లు, మున్సిపాలిటీల్లో బిల్డింగ్ నిర్మాణ అనుమతుల నుంచి బర్త్, డెత్, ఫ్యామిలీ మెంబర్ తదితర సర్టిఫికెట్ల మంజూరు వరకు ప్రతి పనికి డబ్బులు వసూలు చేస్తున్నారు. గత సర్కార్ హయాంలో అవినీతి ఆఫీసర్లపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చినా, పేపర్లలో కథనాలు వచ్చినా చర్యలు తీసుకోకుండా వెనకేసుకు రావడంతో అవినీతి విచ్చలవిడిగా పెరిగింది. కొత్త ప్రభుత్వంలో ఏసీబీ అధికారులు ఇలాంటి ఆఫీసర్ల భరతం పడుతున్నారు.

## నేటికీ బిల్లులు అందక..

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ దగ్గర పడుతున్న నేపథ్యంలో సర్పంచుల యొక్క పెండింగ్ బిల్లులు విడుదల చేసిన తర్వాత ఎన్నికలు నిర్వహించాలని తెలంగాణ ఎన్నికల సంఘం కమిషనరు పార్థసారథికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ప్రనిల్ చందర్, ఉపాధ్యక్షుడు గుంటి మధుసూదన్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, సముద్రాల రమేష్, పంబ కరుణాకర్, రామకృష్ణ,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురి ఎవరు.. 6తర్వాత విస్తరణ...

**తెలంగాణలో శాసన సభ ఎన్నికలు ముగిసి దాదాపు ఆరు నెలలు కావోస్తోంది. 11 మంది మంత్రులు, ముఖ్యమంత్రి కలుపుకుంటే 12 మందితో పాలన సాగుతోంది. అసెంబ్లీ స్థానాలను బట్టి రాష్ట్ర మంత్రివర్గంలో ముఖ్యమంత్రి సహా 18 మందికి చోటు దక్కుతుంది. ప్రస్తుతం 12 మందికి అవకాశం దక్కగా, మిగతా ఆరుగురు మంత్రులు ఎవరన్న ఆసక్తి తెలంగాణ వ్యాప్తంగా నెలకొంది. పార్లమెంట్ ఫలితాలు జూన్ నాలుగో తేదీన ప్రకటించనుండటంతో కేంద్రంలో అధికారంలోకి వచ్చేది ఎన్డీఏ కూటమా, లేక ఇండియా కూటమినా అనేది తేలిపోనుంది. ఆ హడావుడి ముగియగానే రాష్ట్రంలో మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు ఉన్నాయని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి.**



**✍ జయభేరి, హైదరాబాద్, మే 22:**

ఇప్పటికే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమదైన శైలిలో తమకు మంత్రి వర్గంలో ఏ సమీకరణాలతో అవకాశం దక్కుతుందా అన్న వ్యూహాలతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తోంది. అందుకు అనుగుణంగా ఆ ఆరుగురు అదృష్టవంతుల్లో తమ పేరు ఉండేందుకు తమ వంతు ప్రయత్నాలు ఇప్పటికే ప్రారంభించినట్లు తెలుస్తోంది. తెలంగాణ శాసన సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు 64 మంది గెలిచారు. మిత్ర పక్షం సీపీఐ నుండి ఒకరు గెలిచారు. అనంతరం కాంగ్రెస్ అధిష్టానం శాసన సభ ఎన్నికల్లో పీసీసీ చీఫ్ గా ఉండి పార్టీని నడిపించిన రేవంత్ రెడ్డినే ముఖ్యమంత్రిగా నియమించింది. మంత్రులుగా పార్టీకి విధేయుడుగా ఉండి పని చేస్తూ వస్తున్న భట్టి విక్రమార్కను ఉపముఖ్యమంత్రిగా హస్తం పార్టీ పెద్దలు నియమించారు. ఇక మంత్రుల ఎంపిక చూస్తే పాత నేతలకు, కొత్తగా పార్టీ లో చేరిన నేతలకు సమాన అవకాశం కల్పించారు. పార్టీ విధేయులుగా ఉన్న ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, తన స్వంత తమ్ముడు బీజేపీలోకి చేరినా.. పార్టీ మారని కోమటిరెడ్డి వెంకట రెడ్డికి కాంగ్రెస్ అధిష్టానం అమాత్యులుగా అవకాశం ఇచ్చింది.టీడీపీ నుండి కాంగ్రెస్ లో చేరిన సీతక్కకు మంత్రిగా అవకాశం దక్కింది. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి బీఆర్ఎస్ లోకి చేరిన జూపల్లి కృష్ణారావుకు, కొండా సురేఖ కు, తుమ్మల నాగేశ్వరరావుకు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి అవకాశం దక్కింది. పార్టీ కష్టాల్లో ఉన్నా వీడకుండా ఉన్న పాత నేతలకు స్థానం కల్పిస్తూనే, కొత్తగా పార్టీలో చేరిన వారికి కూడా అవకాశాలు ఉంటాయన్న సంకేతం ఇచ్చేలా.. కాంగ్రెస్ అధిష్టానం కొత్తగా పార్టీలో చేరిన వారికి కూడా మంత్రులుగా అవకాశం ఇచ్చింది. ఇందులో మంత్రిగా ఏ మాత్రం అనుభవం లేని రేవంత్ రెడ్డి ఏకంగా సీఎం కాగా, మంత్రులుగా గతంలోనే అనుభవం ఉన్న భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు, శ్రీధర్ బాబు, కొండా సురేఖ, తుమ్మల నాగేశ్వరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఉన్నారు. ఇక ఒక్క సారి మంత్రిగా పని చేయని సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ లు ఉన్నారు. ప్రస్తుత క్యాబినెట్ లో 12 మంది ఎంపిక చూస్తే పది ఉమ్మడి జిల్లాలలో ఆరు జిల్లాలకు అవకాశం కల్గింది. ఖమ్మం జిల్లా నుండి ముగ్గురు భట్టి, తుమ్మల, పొంగులేటి క్యాబినెట్ బెర్తు దక్కించుకోగా, మహబూబ్ నగర్ జిల్లా నుండి ముఖ్యమంత్రి గా రేవంత్ రెడ్డికి, మంత్రిగా జూపల్లికి అవకాశం కల్పించారు. ఉమ్మడి నల్గొండ జిల్లా నుండి కోమటిరెడ్డి, ఉత్తమ్ లకు అవకాశం దక్కింది. వరంగల్ జిల్లా నుండి సీతక్క, కొండా సురేఖలకు అవకాశం దక్కింది. కరీంనగర్ నుండి పొన్నం ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అవకాశం దక్కింది. మెదక్ జిల్లా నుండి దామోదర రాజనర్సింహకు అవకాశం కల్పించారు. ఇక ఆదిలాబాద్, నిజామాబాద్ ల నుంచి, హైదరాబాద్, రంగారెడ్డిల నుండి క్యాబినెట్ లో స్థానం కల్పించలేదు. ఈ దఫా ఆరుగురు మంత్రులను క్యాబినెట్ లోకి తీసుకునే తరుణంలో ఈ నాలుగు జిల్లాలకు ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉంది. ఆదిలాబాద్ జిల్లా నుండి గెలిచిన వారిలో చెన్నూరు నుండి వివేక్, బెల్లంపల్లి నుండి ఆయన సోదరుడు వినోద్, ప్రేమ్ సాగర్ రావు, ఖానాపూర్ నుండి వెడ్మ భొజ్జు గెలిచారు. వీరిలో ఎవరికి అవకాశం దక్కుతుందో వేచి చూడాలి. ఇక నిజామాబాద్ విషయానికి వస్తే మాజీ మంత్రిగా అనుభవం ఉన్న బోధన్ నుండి పి. సుదర్శన్ రెడ్డి, జుక్కల్ నుండి తోట లక్ష్మి కాంతరావు, ఎల్లారెడ్డి నుండి కె. మదన్ మోహన్ రావు, నిజామాబాద్ రూరల్ నుండి భూపతి రెడ్డి గెలిచారు. వీరిలో నిజామాబాద్ నుండి ఎవరికి అవకాశం దక్కుతుందో చూడాలి. ఇక రంగారెడ్డి జిల్లా విషయానికి వస్తే ఇబ్రహీం పట్నం నుండి మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి నుండి టి.రామ్మోహన్ రెడ్డి, వికారాబాద్ నుండి గడ్డం ప్రసాద్ కుమార్, తాండూరు నుండి మనోహర్ రెడ్డి గెలిచారు. వీరిలో గడ్డం ప్రసాద్ కుమార్ కు స్పీకర్ గా కాంగ్రెస్ పార్టీ అవకాశం కల్పించింది. దీంతో మంత్రివర్గ ఆశావాహుల్లో మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలలో ఎవరికి అవకాశం దక్కుంతుందో చూడాలి. ఇక హైదరాబాద్ జిల్లా నుండి కాంగ్రెస్ పార్టీ ఒక్క సీటు గెలవకపోవడంతో ఇటీవలి పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ ,సికింద్రాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా కాంగ్రెస్ నుండి పోటీ చేశారు. ఎంపీగా గెలిస్తే ఆయన బీఆర్ఎస్ కు రాజీనామా చేయాల్సి ఉంటుంది. ఒక వేళ ఓడిపోతే... బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి మళ్లీ కాంగ్రెస్ తరపున ఎన్నిక అవుతారా..లేదా మంత్రిగా అవకాశం దక్కించుకున్నాక... రాజీనామా చేస్తారా అన్నది వేచి చూడాలి. ఒక వేళ ఎంపీగా ఓడిపోతే... మంత్రిగా అవకాశం దక్కించుకుని ఆ తర్వాత రాజీనామా చేసి ఉపఎన్నికకు వెళ్తే దానం సుళువుగా గెలిచే అవకాశాలు ఎక్కువ ఉంటాయన్నది హస్తం నేతల వ్యూహంగా కనిపిస్తోంది.

మరో వైపు కంటోన్మెంట్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి గెలిస్తే.. అక్కడి నుండి కూడా మంత్రి వర్గంలో చోటుకు పోటీ ఉండవచ్చని చెబుతున్నారు.మంత్రి వర్గంలో ఇప్పటి వరకు ఉన్న 12 మంది క్యాబినెట్లో సామాజిక వర్గాలుగా చూస్తే పద్మశాలి నుండి కొండా సురేఖ, గౌడ సామాజిక వర్గం నుండి పొన్నం ప్రభాకర్, బ్రాహ్మణ వర్గం నుండి శ్రీధర్ బాబు, ఎస్సీ సామాజిక వర్గం నుండి భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ, రెడ్డి వర్గం నుండి రేవంత్ రెడ్డి, కోమటి రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి వెలమ వర్గం నుండి జూపల్లి కృష్ణారావు, ఎస్టీల నుంచి సీతక్క. కమ్మ సామాజిక వర్గం నుండి తుమ్మల కు స్థానం కల్పించారు. ఓసీల నుండి ఏడుగురు, బీసీల నుండి ఇద్దరు, ఎస్సీల నుండి ఇద్దరు, ఎస్టీ ల నుండి ఒక్కరికి అవకాశం దక్కింది.ఆరు బెర్తులకు జిల్లాల వారీగాను, సామాజిక వర్గాల కూర్పు వంటి అంశాలు కీలకం కానున్నాయి. అంతే కాకుండా.. మైనార్టీలకు చోటు కల్పించాల్సి ఉంది. అంతే కాకుండా.. మిత్ర పక్షమైన సీపీఐని క్యాబినెట్లోకి ఆహ్వానిస్తారా అన్నది తేలాల్సి ఉంది. అంతే కాకుండా కాంగ్రెస్ కు అనుకూలంగా ప్రచారం చేసిన తెలంగాణ జన సమితి అధ్యక్షుడు కోదండరాం సైతం మంత్రి వర్గంలో చేరేందుకు సంకేతాలు పంపడం విశేషం. ఇలాంట పరిస్థితుల్లో మిగతా ఆరు మంత్రి వర్గ స్థానాల్లో నుండి ఎవరికి అవకాశం దక్కుతుందా అన్న ఉత్కంఠ సర్వత్రా నెలకొంది. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీలో సీనియర్ ఎమ్మెల్యేలు , కొత్తగా పార్టీలో చేరిన వారు, తమ సామాజిక వర్గానికి చోటు ఇవ్వాల్సిందే అని కోరుతున్న హస్తం ఎమ్మెల్యేలు తమకు అనుకూలమైన సమీకరణాలతో పార్టీ పెద్దలను ఒప్పించే ప్రయత్నాలు వేగిరం చేస్తున్నారు.పార్లమెంట్ ఎన్నికల ఫలితాల తర్వాత ఈ మంత్రివర్గ విస్తరణ ఉండవచ్చన్న భావంతో.. అటు సీఎం రేవంత్ రెడ్డితో పాటు, కాంగ్రెస్ అగ్ర నేతల ఆశీర్వాదం కోసం తమదైన శైలిలో ప్రయత్నాలు సాగిస్తున్నారు. చివరకు ఆ ఆరుగురు అదృష్టవంతులెవరో పార్లమెంట్ ఎన్నికల ఫలతాల తర్వాతే తేలనున్నట్లు గాంధీ భవన్ వర్గాలు చెబుతున్నాయి.

## పిన్నెల్లి అరెస్ట్...?

వైరల్ కావడంతో కేంద్ర ఎన్నికల సంఘం కూడా స్పందించింది. రాష్ట్ర సీఈవోకు నోటీసులు పంపింది. సాయంత్రం ఐదు గంటలలోపు నిందితులను అరెస్టు చేసి నివేదిక పంపాలని ఆదేశించింది. పిన్నెల్లిని అరెస్టు చేయకపోతే పోలీసు వ్యవస్థ విఫలమైనందన్న తీవ్ర విమర్శలు వస్తాయి. గృహనిర్బంధంలో ఉన్న పిన్నెల్లి పోలీసులకు తెలియకుండానే హైదరాబాద్ వచ్చారు. ఆ తర్వాత కూడా ఆయనపై చర్యలు తీసుకోలేదు. వీడియో విడుదలైన తర్వాతనే అరెస్టు కోసం ప్రయత్నాలు ప్రారంభించారు.అరెస్టు కాకుండా ఉండేందుకు పిన్నెల్లి చాలా ప్రయత్నాలు చేశారు. మొదటగా ఆయన సంగారెడ్డి వైపు వెళ్తున్నసమయంలో పోలీసులకు సమాచారం లభించింది. ఆయనను అదుపులోకి తీసుకోవాలని ఏపీ పోలీసులు సంగారెడ్డి పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే పిన్నెల్లి మధ్యలో వేరే వాహనంలోకి మారి వెళ్లిపోయారు.

దీంతో పిన్నెల్లి వాహనాలను సంగారెడ్డి సమీపంలోని కంది పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఎమ్మెల్యే ఎటు వైపు పారిపోయారో తెలుసుకునేందుకు ప్రయత్నించారు. చివరికి ఆయన ఓ పరిశ్రమ గోడాన్ లో ఉండగా కనిపెట్టి అదుపులోకి తీసుకున్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై మొత్తం 3 చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో కేసులు పెట్టారు ఐపీసీ, ఆర్పీ, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లు నమోదు చేశారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పిన్నెల్లిపై పీడీపీపీ చట్టం కింద మరో కేసు నమోదు కూడా నమోదు చేశారు. పిన్నెల్లి పై ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం తొమ్మిది చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేస్తే అందులో ఏడు ఘటనలు మాచర్లలోనే జరిగాయి. ఏడింటిలోనూ ఎమ్మెల్యే పాత్ర ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఈ ఫుటేజీలన్నిటినీ ప్రత్యేక దర్యాప్తు బృందాలకు పోలీసులు అందించారు.

**ఏడేళ్లు జైలు**

మాచర్ల నియోజకవర్గంలో ఈవీఎంల ధ్వంసం ఘటనపై ఈసీ సీరియస్ గా స్పందించింది. మొత్తం ఏడు ఈవీఎంలను ఒక్క మాచర్ల నియోజకవర్గంలోనే ధ్వంసం చేశారని ఇప్పటికే కోర్టులో ఏ1గా ఎమ్మెల్యే పిన్నెల్లిని పరిగణించాలని మెమో దాఖలు చేశామని సీఈవో ఎంకే మీనా మీడియాకు తెలిపారు. పిన్నెల్లి అంశంపై ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. దాదాపుగా పది సెక్షన్ల కింద కేసులు పెట్టామని నేరం రుజువు అయితే ఏడేళ్ల వరకు శిక్ష పడుతుందన్నారు. రెండు రోజులుగా పిన్నెల్లిని అరెస్టు చేయాడనికి ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయని.. ఎవరినీ వదిలి పెట్టే ప్రసక్తే లేదని ఎంకే మీనా స్పష్టం చేశారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడిపై మొత్తం 3 చట్టాల పరిధిలో 10 సెక్షన్లతో కేసులు పెట్టారు ఐపీసీ, ఆర్పీ, పీడీపీపీ చట్టాల పరిధిలో 10 సెక్షన్లు నమోదు చేశారు. ఐపీసీ కింద 143, 147, 448, 427, 353, 452, 120బి సెక్షన్ల కింద కేసులు నమోదు చేశారు. పిన్నెల్లిపై పీడీపీపీ చట్టం కింద మరో కేసు నమోదు కూడా నమోదు చేశారు. పిన్నెల్లిపై ఆర్పీ చట్టం 131, 135 సెక్షన్లతో కేసులు నమోదు అయ్యాయి. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం తొమ్మిది చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేస్తే అందులో ఏడు ఘటనలు మాచర్లలోనే జరిగాయి. ఏడింటిలోనూ ఎమ్మెల్యే పాత్ర ఉన్నట్లుగా అనుమానిస్తున్నారు. ఈ ఫుటేజీలన్నిటినీ ప్రత్యేక దర్యాప్తు బృందాలకు పోలీసులు అందిచినట్లుగా తెలుస్తోంది. ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనలన్నింటినీ వెబ్ కాస్టింగ్ ద్వారా పరిశీలించామని సీఈవో మీనా తెలిపారు. ఆయా చోట్ల ఈవీఎంలను ధ్వంసం చేసినా కొత్త వాటిని ఏర్పాటు చేసి పోలింగ్ కొనసాగించామని.. పాతవాటిలో డేటా భద్రంగా ఉందన్నారు. పాల్వాయి గేట్ పోలింగ్ బూత్‌కు సంబంధించి పోలీసులు ఇరవయ్యో తేదీన కేసు నమోదు చేశారని తెలిపారు. ఇరవయ్యో తేదీన రెంటచింతల ఎస్ఐ కోర్టులో మెమో దాఖలు చేశారని అందులో మొదటి నిందితుడిగా పిన్నెల్లి రామకృష్ణారెడ్డినే చేర్చారన్నారు. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ప్రస్తుతం పరారీలో ఉన్నారు. ఆయన వాహనాలను.. సంగారెడ్డి వైపు వెళ్తుండగా పోలీసులు పట్టుకున్నారు. అయితే పిన్నెల్లి మాత్రం ఫోన్ తో పాటు ఇతర సామాగ్రిని వదిలేసి పారిపోయారని అంటున్నారు. ఆయన విదేశాలకు పారిపోయే ప్రమాదం ఉంజటంతో పోలీసులు ముందస్తుగా లుకౌట్ నోటీసులు జారీ చేశారు. ఈవీఎంలను ధ్వంసం చేసిన ఘటనలో ఈసీ సాయంత్రం ఐదు గంటలకల్లా నివేదిక ఇవ్వాలని ఆదేశించింది. ఆ సమయం కల్లా అరెస్టు చేయకపోతే ఈసీ ఆగ్రహిస్తుందన్న ఆందోళనలో అధికారులు ఉన్నారు. అయితే పిన్నెల్లి అరెస్టు కోసం వచ్చిన వారి వివరాలు.. ఆయనకు తెలుస్తున్నాయని అందుకే.. ఆయన దొరకకుండా తిరుగుతున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది.

## రేవ్ రచ్చ..

తేలుతుందని సవాల్ విసిరిన కాకాణి 24 గంటల డెడ్‌లైన్ విధించారు. కలర్ జిరాక్స్ తీయించుకొని ఎవరి కారుపైనో అంటించుకుంటే తన వాళ్లు అవుతారా అని ప్రశ్నించారు. రేవ్ పార్టీలో తానూ, తన వాళ్లూ ఉన్నారని ప్రచారం చేస్తున్నారు.. నిరూపించగలరా ప్రశ్నించారు కాకాణి గోవర్ధన్ రెడ్డి. ఆ పార్టీలో ఉన్న వాళ్లతో తనకు ఎలాంటి సంబంధం లేదన్న కాకాణి.. ఎలాంటి విచారణకైనా సిద్ధమని ప్రకటించారు. సప్తవ్యసనాలు సోమిరెడ్డికి ఉన్నాయన్న కాకాణి ఎన్నికల్లో నీతో పోటీ పడటం తన దురదృష్టమన్నారు.మంత్రి వాదన ఇలా ఉంటే.. కాకాణి పేరుతో ఉన్న కారు రేవ్ పార్టీ దగ్గర ఎందుకుంది? కారు మంత్రికి చెందినది కాదనకుంటే కాకాణి పేరుతోనే స్టిక్కర్ ఎందుకు ఉందనేది సోమిరెడ్డి స్ట్రయిట్ క్వశ్చన్. అంతకు మించి మరో అడుగు ముందుకు వేసిన సోమిరెడ్డి.. కాకాణి కనుసన్నల్లోనే రేవ్‌పార్టీ జరిగిందని ఆరోపిస్తున్నారు. రేవ్ పార్టీ జరిగిన ఫామ్‌హౌస్ నిర్వాహకుడు గోపాల్‌రెడ్డి కాకాణికి స్నేహితుడు కాదా అని ప్రశ్నిస్తున్నారు. జూన్ 4 తర్వాత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పూర్తి ఆధారాలు సమర్పించి విచారణ కోరుతానన్నారు.

**టాలీవుడ్ లోనూ..**

ప్రస్తుతం తెలుగు ఇండస్ట్రీలో బెంగళూరు రేవ్ పార్టీ కలకలం రేపుతున్న విషయం తెలిసిందే. ఈ పార్టీలో పలువురు టాలీవుడ్ నటీనటులు పాల్గొన్నట్లు వార్తలు సర్కులేట్ అవుతున్నాయి. అందులో నటి హేమ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. 'నేనేమీ ఆ పార్టీకి హాజరు కాలేదు' అంటూ ఆమె బుకాయిస్తున్నప్పటికీ.. రేవ్ పార్టీకి తెలుగు సినీ నటి హేమ హాజరైనట్లు నగర పోలీసు కమిషనర్ దయానంద్ స్పష్టం చేశారు. దీంతో జనాలను చీట్ చేయాలని చూసిన హేమపై నెట్టింట ట్రోల్స్ పేలుతున్నాయి.ఇలాంటి పరిస్థితుల్లో మరో నటి కరాటే కల్యాణీ హేమపై చేసిన కామెంట్స్ వైరల్‌గా మారాయి. ఇండస్ట్రీ వాళ్లను ఉద్దరిస్తున్నట్లు కలరింగే ఇచ్చే హేమ నిజ స్వరూపం ఇప్పుడు బట్టబయలు అయిందని కల్యాణి చెప్పుకొచ్చారు. ఫ్రెండ్స్‌తో సరదాగా పేకాడుతూ దొరికితే.. తానేదో పెద్ద తప్పు చేసినట్లు బిల్డప్ ఇచ్చిందన్నారు. మనం ఏం చేస్తే అది తిరిగి వస్తుందని.. లా పనిష్మెంట్స్ తీసుకోడానికి హేమ రెడీగా ఉండాలన్నారు కల్యాణీ. అయితే హేమ డ్రగ్స్ కేసు నుంచి బయటకు రావాలని తాను కోరుకుంటున్నట్లు చెప్పారు

# పంటల బీమా.. రైతులకు ధీమా..

- ఫసల్ బీమాపై విస్తృతంగా అవగాహన కల్పించాలి..
- జాగ్రత్తగా పంటల వివరాలను నమోదు చేయాలి
- వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలి..
- అధికారులు బాధ్యతయుతంగా పని చేయాలి..
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**జయభేరి, కరీంనగర్ :**

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. పంటల బీమాతో రైతులకు ఎంతో ధీమా ఉంటుందని పేర్కొన్నారు. కరీంనగర్ లోని కేడీసీసీ బ్యాంకు సమావేశ మందిరంలో, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంపై ఉమ్మడి జిల్లా వ్యవసాయ అధికారులు, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల వారీగా పంటల వివరాలను వ్యవసాయ అధికారులు జాగ్రత్తగా నమోదు చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా యోజన పథకం రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పంటలకు నష్టం జరిగినప్పుడు దీని ద్వారా పరిహారం అందుతుందని పేర్కొన్నారు. రైతులు భీమా చెల్లించే అవసరం లేదని, ప్రీమియాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల చెల్లిస్తాయని వివరించారు. అధికారులు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చి రైతులు ఆర్థిక అభివృద్ధి చెందేలా కృషి చేయాలని పేర్కొన్నారు. ఫసల్ బీమా పథకంలో గ్రామం యూనిట్ గా పరిగణిస్తారని చెప్పారు. పంట దిగుబడి ఆధారంగా, వాతావరణ పరిస్థితుల అనుగుణంగా బీమా నిర్ణయిస్తారని తెలిపారు. దీంతో మన జిల్లాలో ఎక్కువగా సన్న కారు, చిన్న కారు రైతులు ఉన్నారని, క్లస్టర్ అప్రోచ్ ద్వారా ఎక్కువ మంది రైతులు లాభపడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు రైతులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సూచనలు, సలహాలు ఇవ్వాలని సూచించారు. అలాగే సేంద్రియ వ్యవసాయము ఆధునాతన పద్ధతులపై ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. తమ విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన జెడిఏ బాలు నాయక్ పసల్ బీమా యోజన పథకం పై అవగాహన కల్పించారు. మాస్టర్ ట్రైనర్లు మమతా, ప్రతిభ, భూంరెడ్డి ఈ పథకంపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సమావేశంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా సిపివోలు కొమురయ్య, పిబి శ్రీనివాస్ పూర్ణచందర్రావు, షబానా సుల్తానా, ఉద్యానవనాధికారులు బి శ్రీనివాసు, జ్యోతి, ప్రతాప్ సింగ్, శ్రీ జగన్మోహన్ రెడ్డి, ఆయా జిల్లాల వ్యవసాయ అధికారులు బత్తుల శ్రీనివాస్, ఆదిరెడ్డి, భాస్కర్, వాణి, ఏడిఏలు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, ప్రోగ్రెసివ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

**కేడీసీసీ బ్యాంకు సందర్శన**

కరీంనగర్లోని కేడీసీసీ బ్యాంకును జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం సందర్శించారు. సీఈఓ సత్యనారాయణ రావు బ్యాంక్ అధికారులు సిబ్బంది జిల్లా కలెక్టర్ కు స్వాగతం పలికారు. సీఈవో బ్యాంక్ అధికారులతో మాట్లాడారు. కేడీసీసీ బ్యాంకు, పిఎసిఎస్ ల పనితీరును అడిగి తెలుసుకున్నారు. బ్యాంకు దేశంలోనే ఒక రోల్ మాడల్ గా మారిందని, దీంతో అనేక అవార్డులు వచ్చాయని సీఈఓ జిల్లా కలెక్టర్ కు వివరించారు. చొప్పదండి పిఎసిఎస్ దేశంలోనే అత్యుత్తమంగా నిలిచిందని పేర్కొన్నారు. జనరల్ మేనేజర్లు ప్రభాకర్ రెడ్డి, ఉషశ్రీ, పిఎసిఎస్ డెవలప్మెంట్ సెంటర్ రిసోర్స్ పర్సన్ సత్యనారాయణ, డీజీఎంలు ఏజీఎంలు, తదితరులు పాల్గొన్నారు.




## బయట దేశాలకు వెళ్లి చదువుకోవడానికి..

**జయభేరి, కాప్రా :**

గ్లోబల్ నావిగేటర్స్ కన్సల్టెన్సీ కంపెనీ నీ ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. AS రావు నగర్ లో బుధవారం గ్లోబల్ నావిగేటర్స్ కన్సల్టెన్సీ కంపెనీ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బయట దేశాలకు వెళ్లి చదువుకోవడానికి ఇలాంటి కన్సల్టెన్సీ ఉపయోగపడుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమములో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి, హౌసింగ్ బోర్డ్ కార్పొరేటర్ ప్రభుదాస్, BRS పార్టీ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, శివ తదితరులు పాల్గోన్నారు.

## తీన్మార్ మల్లన్నకు మద్దతుగా..



**జయభేరి, మేడిపల్లి :**

వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మద్దతుగా పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ప్రచారం జోరుగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా తుంగతుర్తి రవి తీన్మార్ మల్లన్నకు మద్దతుగా తిరుమలగిరి, మండలం వెలిశాల, గుండెపురి, మద్దిరాల మండలం గోరంట్ల, చేవ్లా తండా, తుంగతుర్తి మండలం దేవుని గుడి తాండ, పలు గ్రామాలలో ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకి మద్దతుగా ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ నగర మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్రునాయక్, ఎంపీటీసీ జుమ్మిలాల్ నాయక్, అంబేద్కర్, వెలిశాల గ్రామ అధ్యక్షులు అశోక్, గుండెపురి గ్రామ అధ్యక్షులు బాలకృష్ణ, గోరంట్ల గ్రామ అధ్యక్షులు కంట్లం, చేవ్లా తండా గ్రామ అధ్యక్షులు సీతారాములు, గుడి తండా అధ్యక్షులు జైపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ శాఖ నాయకులు పాల్గొన్నారు.



## పరీక్ష కేంద్రాల వద్ద 144 సి సెక్షన్

- సిద్దిపేట జిల్లాలో అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగు కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు..
- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ

**జయభేరి, సిద్దిపేట:**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ, అడిషనల్ డిస్ట్రిక్ట్ మేజిస్ట్రేట్ 24.05.2024 నుండి 3.6.2024 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు సిద్దిపేట్ జిల్లాలో వున్న 27 పరీక్ష కేంద్రల వద్ద, 144 సి ఆర్పిసి సెక్షన్ విదించనైనది, తేది 24.05.2024 నుండి 3.6.2024 వరకు ఉదయం 7 నుండి సాయంత్రం 7 వరకు అమల్లో ఉంటుంది. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్ మూసి వేయాలని, పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటారని పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు, పోలీస్ స్టేషన్లో నుండి పరిక్ష పత్రం పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో కానిస్టేబుల్ తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలని, పరిక్ష కేంద్రాల వద్ద పట్టిఇష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పరీక్షా సమయానికే గంట ముందే కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని కమిషనర్ సూచించారు.



## బొడ్రాయి మొదటి వార్షికోత్సవ పూజలు



**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మండల తాటికోల్ గ్రామంలో బుధవారం ఉదయం నుండి సాయంత్రం వరకు మహిళలు బోనాలతో ఊరేగింపుగా బొడ్రాయి వద్ద బోనాలు సమర్పించనున్నారు. తదనంతరం ప్రదక్షిణలు చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. బొడ్రాయి సందర్భంగా మంగళవారం గ్రామ రక్షణకు, గ్రామ అష్టైశ్వర్యాలు సిద్ధికి బొడ్రాయి గౌరీ శీతలమాత, ముత్యాలమ్మ తల్లి, గ్రామదేవతల ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర మహిళా సర్పంచుల అధ్యక్షురాలు, తాటికోల్ గ్రామ మాజీ సర్పంచ్, జూలూరు ధనలక్ష్మి బాల నారాయణ గౌడ్ దంపతులు గ్రామ పంచాయతీ వెనుకలో ప్రధాన బొడ్రాయి వేద పండితులు, అర్చక బృందం ఆధ్వర్యంలో వేద మంత్రోచరణాల మధ్య బొడ్రాయి పండుగ మొదటి వార్షిక పూజలను గ్రామస్తులతో పూజలు చేస్తూ ప్రారంభించారు. బొడ్రాయిల వద్ద ప్రత్యేకంగా పంచామృత అభిషేకాలు, కుంకుమార్చన విశేష పూజలు వేద బ్రాహ్మణలుచే నిర్వహించారు. బొడ్రాయి వద్ద గణపతి, లక్ష్మీ గణపతి, మృత్యుంజయ, గౌరీ మాత శీతల హోమాలను నిర్వహించారు. గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొని అభిషేకాలు నిర్వహించారు, అమ్మవార్లకు ప్రత్యేక నైవేద్యాలను సమర్పణ చేశారు. బొడ్రాయి మహోత్సవం సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొన్నది. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భక్తులు బొడ్రాయికి నీళ్లు పోసి పూజా కార్యక్రమాలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచి జూలూరు ధనలక్ష్మి బాలనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. గ్రామ ప్రజలకు సంరక్షించే పొలిమేర దేవతలను పూజించుకోవడం శుభమని, గ్రామ నిర్మాణంలో పవిత్రంగా భావించే ఆది దేవుడి ప్రతిరూపం నాభిశీల బొడ్రాయి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూలూరు అశోక్ గౌడ్, జూలూరు అంజయ్య, జూలూరు శ్రీను, పల్స కొండయ్య, పప్పు వెంకటేష్, గ్రామ ప్రజలు, యువకులు, మహిళలు, సీనియర్ సిటిజెన్లు తదితరులు పాల్గొన్నారు.




## నేడు దేవరకొండకు ఈటల రాజేందర్ రాక

**జయభేరి, దేవరకొండ :**

నల్లగొండ, వరంగల్, ఖమ్మం పట్టభద్రుల ఎన్నికల ఆత్మీయ సమ్మేళనంలో మాజీ మంత్రి ఈటల రాజేందర్ హాజరవుతున్నట్లు నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ AT కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని టీటీడీ కల్యాణ మండపం లో ఉదయం 8:30 నిమిషాలకు ప్రారంభమయ్యే ఈ సభకు మంత్రి తోపాటు మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యుడు ఆచారి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజ్ఞత గల పట్టభద్రులందరు కూడా విచ్చేసి దేశం కోసం, ధర్మం కోసం పనిచేస్తున్న భారతీయ జనతా పార్టీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డికి మద్దతు పలకవలసిందిగా కోరారు. ప్రకటన విడుదల చేసిన వారిలో మాజీ రాష్ట్రం ఏస్సీ మోర్చా అధ్యక్షులు కొప్పు పాషా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలు నాయక్, మాజీ పార్లమెంట్ కన్వీనర్ నక్క వెంకటేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత



**జయభేరి, మేడ్చల్ :**

గుండ్లపోచంపల్లి సబ్ స్టేషన్ పరిదిలోని పలు ప్రాంతాల్లో గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వెంకట్ గౌడ్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. నైబర్ హుడ్ 11కేవీ ఫిడర్ పైన చెట్లకొమ్మలను తొలగించుట పనుల కారణంగా ఉదయం 9:30 గం.ల నుండి సాయంత్రం 5:00 గం.ల వరకు విద్యుత్ అంతరాయం ఏర్పడనుందని వినియోగదారులు సహకరించాలని ఏఈ తెలిపారు. విద్యుత్ నిలిపివేత ప్రభావిత ప్రాంతాలైన లక్ష్మీనగర్ కాలనీ, ఊర్జిత విల్లాస్, మణిక్యారెడ్డి కాలనీ, ఎస్.ఎల్.ఆర్ కాలనీ, నైబర్ హుడ్ విల్లాస్, ఏజీ కాలనీ లలో విద్యుత్ అంతరాయం ఉంటుంది.

## దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఉచిత మెగా వైద్య శిబిరం



**జయభేరి, దేవరకొండ :**

తెలంగాణా ఆర్టీసీ ఎండి సర్జనార్ ఆదేశాల మేరకు బుధవారం దేవరకొండ ఆర్టీసీ డిపోలో మెగా ఉచిత వైద్య శిబిరం ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో ఆర్టీసీ కార్మికులకు, సిబ్బందికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు.ఇందులో భాగంగా ప్రతి ఉద్యోగికి హెల్త్ చెకప్ చేశారు. ఈ వైద్య శిబిరాన్ని డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ సందర్శించి ఉద్యోగుల ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం, ఎండి ఆధ్వర్యంలో ఈనెల 22వ తేదీ నుండి 26వ తేదీ వరకు దేవరకొండ డిపోలో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు విధి నిర్వహణలో ఎంతో ఒత్తిడితో ఉండే ఉద్యోగులు అనారోగ్యం బారిన పడుతున్నారని వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని అన్నారు. నిర్దేశించిన షెడ్యూలు నాలుగు రోజులలో డిపోలోని కార్మికులు అందరూ తప్పనిసరిగా వైద్య పరీక్షలు చేయించుకోని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, కార్యాలయ సిబ్బంది, డిపో కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

# మూవీభేరి



# ఫాంటసీ.. రొమాన్స్

ఫాంటసీ, రొమాన్స్, కామెడీ అంశాల కలబోతగా రూపొందిన వెబ్ సిరీస్ 'యక్షిణి'. వేదిక, మంచులక్ష్మి, రాహుల్ విజయ్, అజయ్ ముఖ్యపాత్రధారులు. తేజ మార్ని దర్శకుడు. ఆర్కా మీడియా వర్క్స్ పతాకంపై శోభు యార్లగడ్డ, ప్రసాద్ దేవినేని ఈ సిరీస్‌ని నిర్మించారు. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచే సిరీస్ ఇదని, దర్శకుడు తేజ మార్ని విజన్‌కు తగినట్టు భారీ నిర్మాణ విలువలతో ఈ సిరీస్‌ను నిర్మించామని, ప్రఖ్యాత ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ అయిన డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో, జూన్ నుంచి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఈ సిరీస్ స్ట్రీమింగ్ కానుందని మేకర్స్ తెలిపారు.



# అదంతా అమ్మ ప్రభావం

తల్లి అతిలోకసుందరి అయినప్పుడు ఆమె పోలికలతో పుట్టిన కూతురూ అతిలోకసుందరే కదా. నిజానిక్కూడా న్యూ జనరేషన్ శ్రీదేవిలా మెరిసిపోతుంటుంది జాన్వీకపూర్. బాలీవుడ్‌లో తను నటించిన 'మిస్టర్ అండ్ మిసెస్ మహి' చిత్రం ప్రమోషన్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్నది జాన్వీ. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తెలుగులో తాను చేస్తున్న 'దేవర' సినిమా గురించి ఆసక్తికరంగా మాట్లాడింది. 'దేవర'లో అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను. ఆ సినిమా యూనిట్ సభ్యులు నాతో ప్రేమగా ఉండటం చూస్తుంటే.. ఇదంతా అమ్మ ప్రభావం అని అర్థమవుతుంది. అందరూ అంకితభావంతో పనిచేస్తున్నారు' అంటూ చెప్పుకొచ్చింది జాన్వీ. ఇంకా చెబుతూ ' 'దేవర' భిన్నమైన కథ. తెరపై ఓ అందమైన వాతావరణం ఉంటుంది. ఇందులో నా పాత్ర పేరు 'తంగం'. వినోదాత్మకమైన పాత్ర. కచ్చితంగా మంచి పేరు తెచ్చే పాత్ర అవుతుంది. అక్టోబర్10 కోసం అందరితోపాటు నేనూ ఆతృతగా ఎదురుచూస్తున్నా' అని తెలిపింది జాన్వీకపూర్.

# బుజ్జి.. సినిమాకే సమ్‌థింగ్

'మూడేళ్లు బుజ్జితో ప్రయాణం చేశాను. బుజ్జి, భైరవ ప్రయాణం ఎగ్జైటింగ్‌గా ఉంటుంది. ఈ సినిమాలో బుజ్జిది చాలా ఇంపార్టెంట్ రోల్.' అన్నారు ప్రభాస్. ఆయన కథానాయకుడిగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మక వైజయంతీ మూవీస్ పతాకంపై సి.అశ్వనీదత్ నిర్మిస్తున్న చిత్రం 'కల్కి 2898 ఏడీ'. జూన్ 27న సినిమా విడుదల కానుంది. ఈ పాన్ ఇండియా సినిమా ప్రమోషన్స్ మొదలైన నాటి నుంచీ, సినిమాలోని ఒక్కో ప్రధాన పాత్రనూ రివీల్ చేస్తూ సినిమాపై అంచనాలు పెంచేశారు మేకర్స్. ఇందులో ప్రభాస్ 'భైరవ'గా నటిస్తున్న విషయం తెలిసిందే. భైరవ మిత్రుడైన 'బుజ్జి' పాత్రను బుధవారం హైదరాబాద్ ఆర్ఎఫ్‌సీలో ఓ ప్రత్యేక ఈవెంట్‌ని ఏర్పాటు చేసి, విభిన్నంగా 'బుజ్జి' కేరక్టర్‌ను చిత్రబృందం రివీల్ చేశారు. బుజ్జి అంటే 'కల్కి 2898ఏడీ' సినిమాలో ప్రభాస్ నడిపే కారు. ఆ సినిమాకోసం ప్రత్యేకంగా తయారు చేసిన ఆ కారును ప్రభాస్ నడుపుకుంటూ రివీలయ్యారు. ప్రభాస్ ఇంకా మాట్లాడుతూ 'దేశాన్ని ప్రభావితం చేసిన నటులు అమితాబ్‌సార్, కమల్‌సార్. ఇద్దరు లివింగ్ లెజెండ్స్‌తో పనిచేసే అవకాశం ఇచ్చిన వైజయంతీ మూవీస్‌కి థ్యాంక్స్ చెప్పుకుంటున్నాను. ఆ విషయంలో నిజంగా నేను అదృష్టవంతుడ్ని. అలాగే దీపిక, దిషాపటాని వీరందరూ నా ఫిల్మ్‌లో భాగం అవ్వడం అశ్వనీదత్‌గారు నాకిచ్చిన గిఫ్ట్. ఆయన అంత పాషన్, ధైర్యం ఉన్న నిర్మాతను నేను చూడలేదు. ఆ తండ్రిలోని పేషన్‌ని, ధైర్యాన్ని పుణికిపుచ్చుకున్నారు స్వప్న, ప్రియాంక. వీళ్లందరి కృషే 'కల్కి 2898'. వచ్చే నెల 27 తర్వాత మళ్లీ కలుద్దాం. లవ్‌యూ డార్లింగ్స్' అంటూ అభిమానులకు అభివాదం చేశారు ప్రభాస్. 'బుజ్జి పేరు చిన్నగా అనిపించినా సమ్‌థింగ్ స్పెషల్. ఇంజినీరింగ్ చేయకుండానే ఇంజనీర్లుగా మారిపోయి ఈ కారు తయారు చేశాం. ఆనంద్ మహేంద్ర గారు ఆయన టీమ్ సహకారంతో ఇది జరిగింది. బుజ్జి ఓ మ్యాజిక్' అని దర్శకుడు నాగ్‌అశ్విన్ అన్నారు. ఇంకా నిర్మాత అశ్వనీదత్‌తో పాటు చిత్ర యూనిట్ మొత్తం పాల్గొన్న ఈ కార్యక్రమానికి వేలాదిగా అభిమానులు తరలివచ్చారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com